VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 22-04-2023 సంపుటి : 04 సంచిక : 205 పేజీలు : 4 వెల : రూ 3-00

## 77వ రోజులు..వెయ్యి కిలోమీటర్లు..

### లోకేష్ పాదయాత్రకు జనం నీరాజనాలు



కర్నూలు ఏప్రిల్ 21 యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ దూసుకెళ్తున్నారు. లోకేష్ పాదయాత్రకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ప్రతీ చోట లోకేష్‌కు ఘన స్వాగతాలు పలుకుతున్నారు. పెద్దఎత్తున ప్రజలు యువగళం పాదయాత్రలో పాల్గొంటున్నారు. జనవరి 27న ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర నేటికి 77వ రోజుకు చేరుకుంది. ఈరోజు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రను యువనేత పూర్తి చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభలో ఆయన మాట్లాడనున్నారు. శుక్రవారం ఉదయం ఆదోని నియోజకవర్గం ఆదోని శివారు క్యాంప్ సైట్ నుంచి 77వ రోజు యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభించారు. ఈ రోజు ఆదోని టౌన్ సిరిగుప్ప క్రాస్ వద్ద 1000 కిలోమీటర్ల పాదయాత్రను యువనేత పూర్తి చేసుకుంటారు. ఈ నేపథ్యంలో నేటి సాయంత్రం 6 గంటలకు కడికత్త క్రాస్ వద్ద బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడనున్నారు.నిన్న 76వ రోజు పాదయాత్రను ఆలూరు నియోజకవర్గం ములిగుందం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభించగా.. కాసేపటికే ఆలూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర పూర్తి అయ్యింది. ఆదోని నియోజకవర్గంలోకి ప్రవేశించిన నారా లోకేష్ యువగళం పాదయాత్రకు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగ ఆదోని నియోజకవర్గంలో స్థానికులు, పలు సామాజిక వర్గీయులు, ప్రజలతో లోకేష్ సమావేశమైన వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను తీరుస్తానని యువనేత హామీ ఇచ్చారు. అలాగే ఆరేకల్లులో ప్రభుత్వ మైనార్టీ ఉర్దూ ఐటీఐ రెసిడెన్షియల్ కాలేజీ పనులు నిలిచిపోవడంపై మండిపడ్డారు. మైనార్టీలపై ప్రభుత్వం కక్ష సాధిస్తోందని విరుచుకుపడ్డారు. మైనారిటీలపై ఎందుకంత కక్ష జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు సాక్షీభూతం... అర్థంతరంగా నిలచిపోయిన ఈ కళాశాల నిర్మాణమన్నారు. ఆదోని నియోజకవర్గం ఆరేకల్లులో ప్రభుత్వ మైనార్టీ ఉర్దూ ఐటీఐ రెసిడెన్షియల్ కాలేజీకి టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ. 7 కోట్లు నిధులు కేటాయించి, నిర్మాణ పనులు కూడా ప్రారంభించామని తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లుగా ఈ నిర్మాణాలను అంగుళం కూడా ముందుకు సాగనీయకుండా పాడుబెట్టారని మండిపడ్డారు. కొత్తగా పనులు చేపట్టడం ఎలాగూ చేతగాదని... గతంలో ప్రారంభించిన పనులైనా పూర్తి చేయలేని దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఆదాయార్జన శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలి: సీఎం జగన్



తాడేపల్లి: ఆదాయార్జన శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదాయాన్ని ఆర్జించే శాఖలపై సీఎం జగన్ శుక్రవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి డిప్యూటీ సీఎం (ఎక్సైజ్) నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ సీఎస్‌లు నీరబ్‌కుమార్ ప్రసాద్, రజత్ భార్గవ, భూగర్భ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ముఖ్యకార్యదర్శి శ్యామలరావు, హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పీసీసీఎఫ్ వై. మధుసుదన్‌రెడ్డి, వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి గుల్జార్, రవాణాశాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, పురపాలక శాఖ కమిషనర్ కోటేశ్వరరావు, స్టాంప్, రిజిస్ట్రేషన్స్ కమిషనర్ రామకృష్ణ, సేల్స్ టాక్స్ స్పెషల్ కమిషనర్ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ డీజీలు ఎన్.సంజయ్, రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, మైన్స్ డైరెక్టర్ వి.జి.వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆదాయాలను ఆర్జించే శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలిదీనివల్ల సమర్థత పెరుగుతుందని, పన్నులుచెల్లించేవారికి సౌలభ్యంగా సేవలు అందుతాయి.. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలిమానవ ప్రమేయాన్ని తగ్గించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలందించే విధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలివీటిని అధ్యయనం చేసి వచ్చే సమీక్షా సమావేశంలో తనకు నివేదించాలన్న సీఎంముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎంతమేర లక్ష్యాలను చేరుకున్నామో సీఎం జగన్‌కు వివరించిన వివిధ శాఖలకు చెందిన అధికారులుఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించిన అధికారులుగత ఏడాదితో పోలిస్తే వాణిజ్య పన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు. కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీగత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 25.29శాతం వృద్ధి2022-23లో రాష్ట్రంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ. 51,481 కోట్లు. 93.24శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్టుగా వెల్లడించిన అధికారులు. ఈ ఆర్థిక సంవత్సరంలో (2023-24) రూ.60,191 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు. లీకేజీలను అరికట్టి, సమగ్ర పర్యవేక్షణలద్వారా లక్ష్యాన్ని చేరుకునే మార్గాలపై దృష్టిపెట్టినట్లు వెల్లడించిన అధికారులు. సీఎం ఆదేశాల మేరకు డేటా అనలిటిక్స్, ఆటోమేషన్, శాఖలతో సమన్వయం, ఎగవేతలపట్ల అప్రమత్తత, సమర్థతను పెంచుకునే పద్ధతుల ద్వారా పనితీరును మెరుగుపరుచుకుంటున్నామన్న అధికారులు. యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడం ద్వారా సమర్థత గణనీయంగా పెరుగుతుందని, దీనివల్ల లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయని, తద్వారా ఆదాయాలు పెరుగుతాయన్న సీఎం. వీటిపై దృష్టిపెట్టాలన్న సీఎం. స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఆదాయం వృద్ధి చెందినట్టుగా తెలిపిన అధికారులుగత ఐదేళ్లుగా క్రమంగా పెరుగుతూ వస్తున్న స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఆదాయం2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725 కోట్లు కాగా, 2022-23 నాటికి రూ. 8071కోట్లకు చేరిన ఆదాయంరిజిస్ట్రేషన్లు, టౌన్ ప్లానింగ్ విభాగాలు, మండల కార్యాలయాలు, గ్రామవార్డు సచివాలయాలు సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. సేవలు అందించడంలో అత్యంత పారదర్శకత ఉండాలన్న సీఎంఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై ఏసీబీ నంబర్లను ఆయా కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలా హోర్డింగ్స్ఉంచాలన్న సీఎం. మానవ ప్రమేయాన్ని తగ్గించి పారదర్శకతను పెంచే సాంకేతిక విధానాలపై అధ్యయనం చేసి వాటిని అమల్లోకి తీసుకురావడంపై దృష్టిపెట్టాలన్న సీఎం. వచ్చే సమీక్షా సమావేశం నాటికి మంచి మార్పులు కనిపించాలని అధికారులకు సీఎం ఆదేశం. అవినీతి నిరోధకశాఖను క్రియాశీలకంగా ఉంచాలని సీఎం ఆదేశం. డ్రగ్స్, మత్తుపదార్థాలను నివారించడానికి, వాటి పంపిణీని అడ్డుకోవడానికి అధికారులు గట్టి దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం

## హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏప్రిల్ 29 చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి

### ఉండవల్లి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు.

జోగులాంబ జిల్లా.. ఉండవెల్లి.. ఏప్రిల్ 21 విభారె న్యూస్. హమాలీలు అందరికీ భవన నిర్మాణ కార్మికుల వల్లే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి 50 కిలోలకు మించిన బరువులు నిషేధించాలి పని గంటలు పని భద్రత గుర్తింపు కార్డులు కనీస విత్తనాలు పిఎఫ్ ఇయస్ఐ, పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలి ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలి ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలి ప్రభుత్వం గోదాముల్లో పనిచేస్తున్న అమలీలకు నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి హమాలీలందరికీ ఇల్లు స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం 2023 ఏప్రిల్ 29 చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ హోల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ ఈ ధర్నాలో అన్ని రకాల అమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలీలకు నెలకు రూ.6,000/- ల పెన్షన ఇవ్వాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది హమాలీలు పనిచేస్తున్నారు ప్రభుత్వం ప్రవేటు స్థలాలు సివిల్ సప్లై ఎఫ్ సిఐ, జిసిసి, మార్కెట్ యాడ్ కోల్డ్ స్టోరేజ్ సిమెంట్ గోదాములు కూరగాయలు పండ్లు మార్కెట్ రైస్ ఆయిల్ దాల్ మిల్ ఇసుక కంకర క్వారీలు రైల్వే ఆర్టీసీ గ్రామీణ బజారి హమాలీలు ఐకెపి అమాలీలు బెవ రేజస్ హమాలీలు స్టోర్ వర్కర్స్ ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక రకాల పనులు చేస్తూ రోజుకు 10 నుండి 12 గంటలు ప్రజలకు ప్రభుత్వానికి అనేక రకాల సేవలు చేస్తున్నారు మోయటం వలన శరీరం బండ భారిపోతుంది నడుములు విరిగిపోయి నరాలు చచ్చు పడిపోతాయి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సును తెచ్చింది ఈ కోడ్స్ అమలయితే కార్మిక హక్కులన్నీ హరించుకు పోతాయి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు యజమానులతో వీరసారాలు ఆడే హక్కు ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనాలు పిఎఫ్ ఇఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులు, ఎలాంటి సౌకర్యాలు లేకుండా యజమానులకు కట్టు బానిసలుగా మార్చే చర్యలకు మోడీ ప్రభుత్వం పునుకుంటుంది అని అన్నాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అమాలి సంఘం అధ్యక్షుడు వెంకటరాముడు జై వెంకటేష్ సుంకన్న పాండు శేఖర్ నరసింహ అంజి వెంకటేశ్వర్లు ఈరన్న నాగరాజు అశోకు మల్లీ మహేష్ వెంకటేష్ సుబ్బరాయుడు జానీ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు ఉండవెల్లి మండల కార్యదర్శి సీఐటీయూ యం వెంకటేశ్వర్లు9494556309



## వ్యవసాయ మోటర్లతో ఉచ్చు బిగించారు

### రాజధానికి కులం,మతం రంగు పూసారు

### ప్రకాశం పర్యటనలో మండిపడ్డ చంద్రబాబు



ఒంగోలు,ఏప్రిల్21(ఆర్ఎన్ఎ): వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకి సీఎం జగన్ ఉచ్చు బిగించారని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విమర్శించారు. అమరావతికి రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చారన్నారు. జగన్ రాజధానికి కులం, మతం, ప్రాంతం రంగుపూసి నాశనం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకాశం జిల్లా, మార్కాపురంలో అన్నదాతలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు, కౌలు రైతుల జీవితాలు మార్చేందుకు టీడీపీ హయాంలో చాలా చేశామన్నారు. యాంత్రీకరణ, సబ్సిడీలు, గిట్టుబాటు ధరల ద్వారా రైతులకు మేలు చేశామని, మారిన ఆహారపు అలవాట్ల కారణంగా చిరుధాన్యాలు, ఆక్వా ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. పాడి పరిశ్రమకు కూడా డిమాండ్ పెరిగిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఇన్స్యూరెన్స్ విషయంలో వైసీపీ ప్రభుత్వం అబద్దాలు చెప్పిందన్నారు. ఆనాడు తాను మొదటి సారి అసెంబ్లీలో పోడియం వద్ద నిరసన వ్యక్తం చేశానని, సమస్యను ప్రస్తావించిన తరువాత ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ చెల్లించిందన్నారు. రైతుల నుంచి వచ్చిన సూచనలను తమ మ్యానిఫెస్టోలో పెడతామన్నారు. 2014లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి రైతుకు 1.5 లక్షల రుణమాఫీ చేశామన్నారు. తాను రైతు బిడ్డనని.. తనకు రైతు కష్టాలు తెలుసునని.. వాటిని పరిష్క రిస్తానని చంద్రబాబు అన్నదాతలకు హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. యర్రగొండ పాలెంలో చంద్రబాబు నాయుడు రోడ్ షో ఉంది. దాన్ని అడ్డుకుంటామని వైఎస్సార్సీపీ ప్రకటించింది. మంత్రి ఆదిమూలపు సురేష్ నేతృత్వంలో.. వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో రో÷-డడెక్కారు. నల్ల బెలూన్లు, టీ షర్టులు ధరించి.. బాబు గో బ్యాక్ ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటు టీడీపీ శ్రేణులు కూడా మంత్రి సురేష్ ఆఫీసు వైపు దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఇటు మంత్రి సురేష్ రోడ్డుపై టీ షర్టు విప్పేసి చంద్రబాబుపై ఆగ్రహంగా మాట్లాడారు. దీంతో యర్రగొండపాలెంలో హైటెన్షన్ నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. ఇరు వర్గాలను అదుపు చేశారు. అయితే.. ఈ పరిణామాల నేపథ్యంలో.. ఎన్ఎస్‌జీ అలెర్ట్ అయ్యింది. చంద్రబాబుకు మరింత భద్రత పెంచింది.

## రిజిస్ట్రేషన్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను ప్రారంభించిన సీఎం జగన్



తాడేపల్లి: రిజిస్ట్రేషన్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎంలు నారాయణ స్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటీ సలహాదారు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ కమిషనర్, ఐజీ రామకృష్ణ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ డీఐజీ (గుంటూరు) జి.శ్రీనివాసరావు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు హాజరయ్యారు.

## 24 వరకు అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయొద్దు..

### సీబీఐకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో అవినాష్‌రెడ్డికి ఊరట లభించింది. వివేకా కుమార్తె సునీత పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ఈ నెల 24 వరకు అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయొద్దని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24న ఉదయం 9.30కి కేసు వివరాలు వింటామని సుప్రీంకోర్టు తెలిపింది. తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇస్తే సీబీఐ అరెస్ట్ చేస్తుందని అవినాష్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. తదుపరి విచారణను ధర్మాసనం సోమవారానికి వాయిదా వేసింది.



## తాడేపల్లి ఇంటికి కుడా సిబిఐ నోటీసులు

### దేవినేని ఉమ

మైలవరం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీ మక్కా మస్ జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లిం మైనారిటీలకు చంద్రన్న కానుక రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా పాల్గోన్నారు. దేవినేని మాట్లాడుతూ తాడేపల్లి కొంపకి కూడా కూడా సిబిఐ నోటీసులు వెళ్లాయి. బాబాయిని చంపేసి రాజకీయంగా లబ్ధి పొందారు. కోడికత్తి డ్రామాతో పొడిపించుకున్న వాడు ముఖ్యమంత్రి అయ్యాడు పొడిచిన వాడు నాలుగేళ్లుగా జైల్లో మగ్గుతున్నాడు. కదిరి నుంచి గొడ్డలి తెచ్చిన వారికి కోటి రూపాయలు నజరానా బాబాయి మర్డర్ కేసులో 40 కోట్ల సుపారి వుంది. మైలవరం నియోజకవర్గం లో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే వసంత 500 కోట్ల గ్రావెల్ దోచేశాడు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికార పార్టీ నేతలు ఎనిమిది వందల కోట్ల మట్టి మాఫియా దందా చేశారు. పోలవరం కాలవ కట్టలను ధ్వంసం చేశారు. నాడు అధికారంలో నా పక్కనుండి మోసం చేసిన దొంగలు నేడు సంచులు వేసుకొని మళ్లీ మోసగించేందుకు బయలుదేరారు. వారి మాయ మాటలకు మోసపోకండి ఏమరపాటుతో ఉండకుండా జాగ్రత్త పడండి ఈ దొంగలకు బుద్ధి చెప్పి తరిమికొట్టాలి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి. క్రిస్మస్ సంక్రాంతి రంజాన్ పండుగలకు కానుకలు ఇచ్చి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని అన్నారు.

# సంపాదకీయం

శనివారం 22-04-2023

## షాదీ మాటే వద్దు గురు...

కాలం మారింది. కాలంతో పాటు మనిషి జీవితంలో తీరు మారింది. అమ్మాయిలూ ఎదిగారు. ఒకప్పుడు ఆడపిల్ల పెళ్లంటే గుండెల మీద కుంపటిలా భావించేవారు! ఒక అయ్య చేతిలో పెడితే బాధ్యత తీరుపోతుందనే ఫీలింగ్ సగటు తల్లిదండ్రులకు ఉండేది! ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలు ఆడపిల్లకు మెచ్యూరిటీ రాకముందే పెళ్లి చేసే దౌర్భాగ్య పరిస్థితులు ఉండేవి! మొన్నటి వరకు ఎక్కడ చూసినా బాల్య వివాహాల ఘటనలే! అయితే.. మనుషుల్లో మార్పు, సమాజంలో చైతన్యం, ఆడపిల్లలు చదువుకోవాలనే తపన మొదలైనవి బాల్య వివాహాలకు అడ్డుగా నిలిచాయి. జీవితంలో పెళ్లి చాలా ప్రధానమైనది. పెళ్లీడు రాగానే మూడు ముళ్లు వేయించడం వారి నుంచి తర్వాత తరాన్ని ఆశించడం అనాదిగా జరుగుతున్న సాంప్రదాయం. ఐదు దశాబ్దాల క్రితం ఉన్న పరిస్థితి ఇప్పుడు లేదు. పారిశ్రామిక విప్లవం, ప్రపంచీకరణ, ఆర్థిక స్వేచ్ఛ, ప్రైవేటీకరణ, కార్పొటీకరణ, సాంకేతిక విప్లవం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రభావం వల్ల పెళ్లి చేసుకునే వయసు 30 ఏండ్ల నుంచి 40కి మారింది. మారుతున్న జీవన విధానాల ప్రకారం ఉన్నత చదువులు చదివే యువత సరైన సమయంలో పెండ్లి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. పెళ్లి అంటే భారం అని, అది ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు, వ్యక్తి గత స్వేచ్ఛకు ఆటంకం అనే భావన వారిలో ఉంది. ఇదీ గాక ఒంటరి జీవితానికి అలవాటు పడటం, సహజీవనం అన్న సంస్కృతి పెచ్చు మీరడంలాంటి పరిస్థితులు కూడా యువతకు పెళ్లి మీద శ్రద్ధ లేకుండా చేస్తున్నట్లు తెలుస్తోంది. చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం వల్ల దేశంలో పెళ్లి కాని అమ్మాయిలు, అబ్బాయిల సంఖ్య పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం(మినిస్ట్రీ ఆఫ్? స్టాటిస్టిక్స్? అండ్ ?ప్రోగ్రామ్? ఇంప్లిమెంటేషన్) ఇటీవల జారీ చేసిన గణాంకాలు తెలుపుతున్నాయి. 'జాతీయ యువజన విధానం?2014' ప్రకారం 15 నుంచి 29 ఏండ్ల వయసు వారిలో పెండ్లి కాని వారు17 శాతం ఉంటే, 2019 నాటికి 23 శాతానికి పెరిగారు. ఇదే సమయంలో వివాహం కాని పురుషుల సంఖ్య 20.8 నుంచి 26.1 శాతానికి, పెండ్లి కాని యువతుల సంఖ్య 13 నుంచి19 శాతానికి పెరిగింది. పెండ్లి కాని యువకుల సంఖ్య దేశంలో జమ్మూ కాశ్మీర్?లో ఎక్కువ ఉన్నట్లు కేంద్రం తాజా రిపోర్టులో పేర్కొంది. 18 ఏళ్లు వచ్చినా, ఆ తర్వాత కూడా అమ్మాయికి పెళ్లి చేయాలని తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు చేయాలనే ఆసక్తిని ప్రోత్సహిస్తారు. అవసరమైతే పెళ్లి వాయిదా వేస్తామన్నా అభ్యంతరం తెలపడం లేదు. అమ్మాయికి పాతికేళ్లు వచ్చిన వివాహం గురించి అస్సలు ఆలోచించడమే లేదు. ఇప్పటికీ అక్కడక్కడా బాల్య వివాహాలు, యువతులు ఆలస్యంగా వివాహం చేసుకుంటున్నారు, అయితే వివాహ వయస్సుపై భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం నిర్వహించిన జాతీయ నమూనా సర్వేలో, మహిళల సగటు వివాహ వయస్సు దేశం 22.7 సంవత్సరాలుగా వెల్లడైంది. ఈ సర్వే 2020లో జరిగినప్పటికీ, వాటి విశ్లేషణ ఆలస్యమైంది. అందుకు సంబంధించిన గణాంకాలను కార్యాలయం తాజాగా విడుదల చేసింది. జాతీయ సగటు కంటే తెలంగాణ మెరుగైన స్థానంలో ఉందని తేలింది. సర్వే గణాంకాలను పరిశీలిస్తే, 2017 నాటికి దేశంలో మహిళల సగటు వివాహ వయస్సు 22.1 సంవత్సరాలు. 2020 నాటికి అది 22.7 సంవత్సరాలకు చేరుకుంది. ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను అనుసరించి ఆడపిల్లల వివాహ వయస్సు ముడిపడి ఉన్నందున వివిధ రాష్ట్రాల మధ్య సగటు వయస్సులో స్పష్టమైన తేడాలు ఉన్నాయి. వివాహ సగటు వయసుకు సంబంధించి తెలంగాణ గణాంకాలను పరిశీలిస్తే పట్టణ ప్రాంతాల్లో 2020 నాటికి 24.3 ఏళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 22.8 ఏళ్లుగా తేలింది. ఈ పరిణామాల క్రమంలో దేశంలో అమ్మాయిల సగటు పెళ్లి వయసు పెరిగిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. 2017 వివరాల ప్రకారం ఉన్న 22.1 ఏళ్ల సగటు కాస్త బెటరైంది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం వివాహ వయసులపై జరిపిన జాతీయ నమూనా సర్వేలో దేశవ్యాప్తంగా మహిళల సగటు వివాహ వయసు 22.7 ఏళ్లుగా వెల్లడైంది. 2020లో ఈ సర్వే జరిగినప్పటికీ వాటి విశ్లేషణ ఆలస్యమైంది. అందుకు సంబంధించిన గణాంకాలను ఆ కార్యాలయం ఇటీవల విడుదల చేసింది. అత్యధికంగా 26 ఏళ్లకు కశ్మీరీ యువతులకు పెళ్లిళ్లు జరుగుతుంటే, అత్యల్పంగా 21 ఏళ్లలోపే జార్ఖండ్, బెంగాల్ అమ్మాయిలు మ్యారేజీ చేసుకుంటున్నట్టు తేలింది. దేశంలో మహిళలకు చట్టబద్ధమైన కనీస వివాహ వయస్సును పురుషులకు ప్రస్తుతం ఉన్న 18 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి బాల్య వివాహాల నిషేధ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఇది ప్రస్తుతం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనలో ఉంది. అయితే దేశంలో కనీస వివాహ వయస్సును మార్చాలంటే కేంద్రం 6 చట్టాలను సవరించాల్సి ఉంటుంది. ది ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్-1872, ది పార్సీ మ్యారేజ్ అండ్ డైవోర్స్ యాక్ట్-1936, ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్ట్-1937, ది స్పెషల్ మ్యారేజ్ యాక్ట్-1954, ది హిందూ మ్యారేజ్ యాక్ట్-1955, ది ఫారిన్ మ్యారేజ్ యాక్ట్-1969 సవరించాల్సి ఉంటుంది.

# అంతన్నారు...ఇంతన్నారు...

### చివరికి.. చేతులెత్తేసారు

విశాఖపట్టణం, ఏప్రిల్ 21, రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్‌కు మూలధనం సమకూర్చేందుకు జారీ చేసిన ఆసక్తి వ్యక్తీకరణ బిడ్‌లో పాల్గొనేందుకు సింగరేణి సంస్థ ఆసక్తి చూపించలేదు. ఐదు రోజుల కిందట.. పదిహేనో తేదీన బిడ్ల దాఖలకు ఆఖరు రోజున.. కాస్త సమయం కావాలని స్టీల్ ప్లాంట్ అధికారులను సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా కోరింది. దీంతో మరో ఐదు రోజులు గడువు పొడిగిస్తూ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ఐదు రోజుల్లోనూ సింగరేణి యాజమాన్యం బిడ్ దాఖలుకు నిర్ణయం తీసుకోలేదు. వర్కవుట్ కాదన్న అభిప్రాయంతోనే మిన్నకుండిపోయినట్లుగా భావిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిశీలించి.. ఉన్నతాధికారులతో సమావేశం అయింది. వివరాలు తీసుకుని తర్వాత అన్ని వివరాలతో సమగ్రంగా నివేదిక రూపొందించి తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం అనుమతి ఇస్తే బిడ్ వేయడానికి సింగరేణి ఏర్పాట్లు రెడీ చేసుకుంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లుగా చెబుతున్నారు. అందుకే బిడ్ దాఖలు చేయడానికి అనుమతించలేదని తెలుస్తోంది. ఒక వేళ సింగరేణికి బిడ్ లభిస్తే.. అందు కోసం కనీసం రూ. ఐదు వేల కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. సింగరేణికి అది పెద్ద భారం అవుతుందన్న అభిప్రాయం ఉంది.అదే సమయంలో తెలంగాణలో తెరిపిస్తామని హామీ ఇచ్చిన అనేక పరిశ్రమలను తెలంగాణ సర్కార్ తెరిపించలేకపోయింది. వాటిని తెరిపించకుండా వేలకోట్లను ఏపీలో ఉన్న పరిశ్రమ కోసం తరలిస్తే.. తెలంగాణలో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావించినట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే ఈ అంశంపై విపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. సింగరేణికి మూలధనం ఇచ్చేంత ధనం ఉంటే.. ముందుగా నిజాం షుగర్స్ ను తెరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి రాజకీయంగా చిక్కులు వచ్చే పరిస్థితి తలెత్తింది. అన్ని ఆలోచించిన తర్వాత బిడ్ దాఖలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. స్టీల్ ప్లాంట్ కు మూలధనాన్ని సమీకరించేందుకు మొత్తం 22 సంస్థలు బిడ్ వేసినట్లుగా చెబుతున్నారు. ఇందులో ఆరు అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయి. ఉక్రెయిన్ కంపెనీ కూడా బిడ్ దాఖలు చేసింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ కూడా బిడ్ దాఖలు చేశారు. ఆయన ఓ చిన్న కంపెనీని భాగస్వామ్యం చేసుకుని బిడ్ దాఖలు చేసినట్లుగా తెలుస్తోంది. ఈ బిడ్లలో నిబంధనలకు అనుకంగా ఉన్న వాటిని పరిశీలించి స్టీల్ ప్లాంట్ యాజమాన్యం మూలధనాన్ని ఎవరి వద్ద నుంచి తీసుకోవాలో ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

# బీజేపీ నమ్మకం ఏంటో...




తిరుపతి, ఏప్రిల్ 21, ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల తర్వాత వైఎస్ఆర్‌సీపీ ఉండదని తిరుపతిలో ఏపీ బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ ధియోధర్ వ్యాఖ్యానించిన ఒక్క రోజులోనే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలే చేశారు. అయితే ఆయన పార్టీ పేరు చెప్పకపోయినా వచ్చే ఎన్నికల తర్వాత ఓ ప్రాంతీయ పార్టీ ఉండదని స్పష్టం చేశారు. తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కంటే కూడా కుటుంబ రాజకీయాలు, కుటుంబాభివృధికి ఎక్కువ రోజులు మనుగడ ఉండదని,కిరణ్ కుమార్ రెడ్డితో సహా పలువురు మాజీ కేంద్ర మంత్రులు బీజేపీ వైపు చూస్తున్నారని, కర్ణాటక ఎన్నికల అనంతరం బీజేపీ పార్టీకి నాయకులు క్యూ కడుతారని వెల్లడించారుమాజీ సిబిఐ అధికారి జేడీ లక్ష్మీ నారాయణ ఒక రోజు కెసిఆర్ ను, మరొక రోజు కేటీఆర్ ను పొగుడుతూ మీడియా సమావేశం పెట్టుతున్నారని, ఇక బుధవారం నాడు ఏకంగా కేఏ పాల్ తో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జేడీ లక్ష్మీ నారాయణ రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ స్వార్ధం కోసం విశాఖ ఉక్కు అనే నినాదంతో వెళ్లడం సమంజసం కాదన్నారు.. రాష్ట్ర ప్రజల ద్వారా 850 కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తామని, ఒక డొల్ల కంపెనీతో టెండర్ వేయడం జరిగిందన్నారు.. కెసిఆర్ ఏకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ నే కొనేస్తానని చెప్పడం మరో విడ్డురంగా ఉందన్నారు.. ఇవ్వని చూస్తుంటే కేఏ పాల్ స్థాయికి జేడీ లక్ష్మీ నారాయణ దిగజారి పోయారా అనే అనుమాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.ఎంపీ కావాలనే ఆశ తోటి రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతున్నారా లేక కెసిఆర్ ట్రాప్ లో పడ్డారా అనే అనుమానం కలుగుతుందన్నారు.. తెలుగు రాష్ట్రాల్లో ఐఏఎస్ అధికారిగా పని చేసిన జయప్రకాశ్ నారాయణ మూడు నాలుగేళ్లలో పెట్టుబడులు రాకుంటే వేల మంది కార్మికులు రోడ్డున పడుతారని మాట్లాడుతున్నారని, అదే రిటైర్డ్ అయినా ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ మాత్రం క్రౌడ్ పుల్లింగ్ ద్వారా ఫండింగ్ చేస్తానని చెప్తున్నారని అన్నారు. ఈ డ్రామాలు రాజకీయ స్వార్థం కోసం చేస్తున్నారని, విశాఖ ఉక్కుపై కుట్ర జరుగుతోందని, విశాఖ ఉక్కుపై భారత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఆయన తెలియజేశారు.. బిఆర్ఎస్ పార్టీలో చేరాలనుకుంటే జేడీ లక్ష్మీ నారాయణ చేరవచ్చని, ఎంపీ టికెట్ తీసుకోవచ్చని, కెసిఆర్ విశాఖ ఉక్కునే కొనేస్తారంటా, అలాంటి వాళ్లే ఏపీ ప్రజలను అవమానిస్తారని ఆయన మండిపడ్డారు.. తెలుగు తల్లి విగ్రహాన్ని చూసి ఓర్చుకోలేని వ్యక్తి, బిఆర్ఎస్ పార్టీ పెట్టి ఆంధ్ర ప్రజలను ఎలా ఉద్ధరిస్తారో కెసిఆర్ ఏజెంట్లు చెప్పాలన్నారు.కెసిఆర్ ఆంధ్రప్రదేశ్ ద్రోహి, రాయలసీమకు నీళ్లు రాకుండా చేసిన నాయకుడు, వచ్చే ఎన్నికల అనంతరం ఓ ప్రాంతీయ పార్టీ కనుమరుగు అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. జాతీయ దృక్పథం లేని కాంగ్రెస్ పార్టీకి కర్ణాటకలో ఓటమి తప్పదని, బీజేపీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు..

# ఏపీలో సీబీఐ బ్యాన్..?

విజయవాడ, ఏప్రిల్ 21, అవును .. ఇప్పుడు ఇదే ప్రచారం. సోషల్ మీడియాలో జోరుగా సాగుతుంది. జగన్ ప్రభుత్వం సీబీఐని ఏపీలోకి రానివ్వకుండా ఉత్తర్వులు జారీ చేస్తుందన్న ప్రచారం ఊపందుకుంది. వైఎస్ వివేకా హత్య కేసులో జరుగుతున్న పరిణామాలు జగన్ ను సీబీఐని బ్యాన్ చేసే దిశగా ఆలోచింప చేస్తున్నాయని చెబుతున్నారు. కేవలం ఏకపక్షంగా సీబీఐ విచారణ జరుగుతుందని వైసీ?పీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. వాస్తవాలను పట్టించుకోకుండా కొందరి మాటలను నమ్మి సీబీఐ అధికారులు ఏకపక్షంగా విచారణ చేయడాన్ని జగన్ కూడా తప్పు పట్టినట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్య నేతల వద్ద ఆయన సీబీఐ పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. వైసీపీ నేతలు సీబీఐ మీద చేస్తున్న కామెంట్స్ చూస్తుంటే సీబీఐని ఏపీలోకి రాకుండా నిషేధించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే జగన్ డీజీపీతోనూ ప్రభుత్వ సలహాదారులతోనూ సమావేశమై సీబీఐ పనితీరుపై చర్చించారని చెబుతున్నారు. గత చంద్రబాబు పాలనలో సీబీఐని రాకుండా ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని భావించి సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వకుండా చంద్రబాబు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే జగన్ ప్రభుత్వం 2019లో వచ్చిన తర్వాత ఆ జీవోను తొలగించింది. ఏపీలో సీబీఐ అధికారుల విచారణకు అనుమతిచ్చింది. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలతో జగన్ కూడా చంద్రబాబు తరహాలోనే సీబీఐని బ్యాన్ చేయాలని భావిస్తున్నారని సమాచారం. లేని పోని చికాకులను కల్గించే లక్ష్యంతోనే సీబీఐ పనిచేస్తుందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ఇప్పటికే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో సీబీఐని బ్యాన్ చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైరం పెట్టుకున్న తర్వాత అనవసర కేసులు చుట్టుముడుతాయేమోనని కేసీఆర్ సర్కార్ సీబీఐని తెలంగాణలో నిషేధించింది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ అక్కడ కేసు నమోదు కావడంతో వారు కల్వకుంట్ల కవితను సీబీఐ అధికారులు విచారించారు. అంతే తప్ప తెలంగాణలో నమోదయిన కేసులపై విచారణ చేయడానికి వీలులేదు. ఇక అత్యున్నత న్యాయస్థానం ఆదేశిస్తే తప్ప. ఇలా తెలంగాణలోనూ సీబీఐ నిషేధానికి గురయింది. సీబీఐ అధికారులు విచారణ చేయాలంటే ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఫాంహౌస్ లో ఎమ్మెల్యే కొనుగోలు విషయంలోనూ కోర్టు ఆదేశించినప్పటికీ సీబీఐకి సిట్ అధికారులు దాని వివరాలను అందించలేదు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం కూడా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కాదు. రానున్న ఏడాది కాలంలో మరెన్నో ఇలా బయటకు వచ్చి తమను రాజకీయంగా ఇబ్బంది పెడతాయని భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వంలోనూ జగన్ కు సంబంధాలు అంతగా మంచిగా లేవన్న ప్రచారమూ జరుగుతుంది. ఈ నేపథ్యంలో సీబీఐని రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉత్తర్వులు జారీ చేయడంపై పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే దీనిపై పూర్తిగా క్లారిటీ రావాల్సి ఉంది. ' సీబీఐని ఇప్పటికిప్పుడు బ్యాన్ చేస్తే కేవలం వివేకా హత్యకేసు కోసమే చేసినట్లవుతుందన్న సంశయమూ లేకపోలేదు. అలాగే చంద్రబాబుకు తనకు తేడా ఉండదని అనుకుంటే జగన్ ఈ నిర్ణయం తీసుకోకపోవచ్చని అంటున్నారు. అయితే దీనిపై కసరత్తు మాత్రం వైసీపీ సర్కార్ లో జరుగుతుందని తెలిసింది. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## అన్నవరంలో ఆన్ లైన్ సేవలు

కాకినాడ, ఏప్రిల్ 21,కొవిడ్ తర్వాత అనేక మార్పులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక్క రంగం అని కాదు... ప్రతి వ్యవస్థలోనూ మార్పులు చూస్తున్నాం. ఈ జాబితాలో ఆలయాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఆన్ లైన్ వ్యవస్థను బలపేతం చేయటంపై దృష్టిపెట్టాయి. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సేవలను పట్టాలెక్కించే పనిలో పడ్డాయి ప్రభుత్వాలు. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రముఖ ఆలయాల్లో ఆన్ లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొనిరాగా... తాజాగా అన్నవరం దేవస్థానం కూడా ఆ దిశగా అడుగులు వేసిందిఅన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు పొందవచ్చని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి పూజ, దర్శనం, ప్రసాదం, కల్యాణకట్ట, అన్నదానం టికెట్లు, వసతి గదులు, కల్యాణ మండపాలను ముందస్తుగా బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. భక్తులు మొదటగా లిలిలి.జీజూబివఎజూశ్రీవబ.జీజూ.ణనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లాలి. ఇందులో వెళ్లగానే ఆన్ లైన్ సేవలు ఉన్న ఆలయాల పేర్లు కనిపిస్తాయి. ఇందులో అన్నవరం అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ మీకు పలు సేవల పేర్లు కనిపిస్తాయి. బుకింగ్ అనే ఆప్షన్ పై క్లిక్ చేసి ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. ఫోన్ నంబరు ఆధారంగా లాగిన్ అయ్యి ఆన్‌లైన్ సేవలు పొందాల్సి ఉంటుంది.ప్రముఖ ఆలయాల్లో ఆన్ లైన్ వ్యవస్థ తీసుకురావటంపై ఏపీ ప్రభుత్వం దృష్టిపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే విజయవాడ కనకదుర్గ ఆలయం, ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం, విశాఖపట్నం, శ్రీకాళహస్తి, కాణిపాకం, పెనుగంచిప్రోలు ఆలయాల్లో కూడా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆలయ భూములు, ఆభరణాలపై కూడా జియో ట్యాగింగ్ చేశారు. ఆలయాల్లో ఆర్థిక లావాదేవీలన్నీ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలోనూ ఆన్ లైన్ సేవలు ప్రారంభం అయ్యాయి.

# మారనున్న విజయనగరం రూపు రేఖలు



విజయనగరం, ఏప్రిల్ 21, విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి మే 3న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న విషయం తెలిసిందే. మొత్తం 2,203 ఎకరాల్లో విమానాశ్ర నిర్మాణానికి భూములు సేకరించారు. అదే రోజు ముఖ్యమంత్రి మరో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పూసపాటిరేగ మండలం చింతపల్లిలో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. మే 3న జెట్టీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. జెట్టీ నిర్మాణంలో భాగంగా మిగిలిన సదుపాయాలు కల్పించేందుకు సుమారు 6 ఎకరాలు కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. జిల్లాలోని భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో 19 మత్స్యకార గ్రామాలున్నాయి. ఈ గ్రామాలకు చెందిన సుమారు 10వేల కుటుంబాలు సముద్రంలోని వేటపై ఆధారపడి జీవిస్తున్నాయి. వేటాడిన చేపలను భద్రపర్చేందుకు కోల్డ్ స్టోరేజీలంటూ ప్రత్యేకంగా ఇక్కడ లేవు. ప్రభుత్వం తరపున మార్కెట్ సదుపాయం కూడా లేదు. దీంతో.. ఎంతో కష్టపడి వేటాడిన చేపలను దళారులకు కారుచౌకగా కట్టబెట్టాల్సి వస్తోంది. దీనికితోడు చేపల వేట అనంతరం ఒడ్డుకు చేర్చిన బోట్లు నిలుపుకోవడానికి సరైన సదుపాయం లేదు. జెట్టీ లేకపోవడంతో సముద్రంలోనే లంగరు వేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. తుపాను సమయాల్లో అలల తాకిడికి బోట్లు గల్లంతవతున్నాయి. దీంతో, మత్స్యకారులు రూ.లక్షలు నష్టపోవాల్సి వస్తోంది. సుదీర్ఘకాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. జిల్లాలోని తీర ప్రాంతంలో సరైన ఉపాధి మార్గాలు లేకపోవడం.. కష్టనష్టాలు భరించలేక స్థానిక మత్స్యకారులు గుజరాత్‌లోని హీరావి, ఒడిశాలోని పారాదీప్, కేరళ కొచ్చిన్ తదతర ప్రాంతాలకు వలసపోతూ కూలీలుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా జెట్టీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా ఏళ్లుగా ఉంది. గతంలో తెదేపా ప్రభుత్వమే దీన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కానీ, అడుగు ముందుకు పడలేదు. ఎట్టకేలకు వైకాపా ప్రభుత్వం స్పందించింది. రూ.25కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి ముందుకొచ్చింది. ఇది నిరంతరం సముద్రపు ఆటుపోట్లు వచ్చే ప్రాతంలో కాకుండా నీరు స్థిరంగా ఉండే ప్రాంతంలోనే ఏర్పాటుకు అనువుగా ఉంటుంది. వేటాడిన మత్స్య సంపదను బోటుల నుంచి ఒడ్డుకు చేర్చడానికి, బోటులు లంగరు వేయడానికి మాత్రమే తోడ్పడుతుందని సమాచారం. ఇది పూర్తయితే మత్స్యకారుల సమస్య పరిష్కారం కావడంతోపాటు.. వారు ఆర్థికంగా అభివృద్ధి చెంది, జీవనం మెరుగుపడే అవకాశాలున్నాయి. మే నెల 3 వ తేదీన భోగాపురం విమానాశ్రయం, చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జట్టీ శంకుస్థాపనలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నట్లు జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఆ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షించారు. శంకు స్థాపనకు అవసరమయ్యే శిలాఫలకం, వాహనాల పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. శంకుస్థాపన జరిగే నాటికి ఆర్అండ్ఆర్ లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. జూన్ నెలలో సాలూరులో గిరిజన విశ్వ విద్యాలయానికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.

# జీతాలు ఆలస్యం... పెనాల్టీలు వద్దు...

విజయవాడ, ఏప్రిల్ 21, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు తాము రుణాలు తీసుకున్న బ్యాంక్ మేనేజర్లను కలిసి తమపై పెనాల్టీలు వేయవద్దని కోరుతున్నారు. తమకు జీతాలు ఆలస్యం అవుతున్నాయని అందుకే ఈఎంఐలు సమయానికి కట్టలేకపోతున్నామని చెబుతున్నారు. ఏపీ జేఏసీ అమరావతి మలిదశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ప్రతీ నెలా ఆలస్యంగా ఇస్తున్నందుకు నిరసనగా బ్యాంకర్లను కలిసి చెల్లింపులపై ఒత్తిడి చేయవద్దని, పెనాల్టిలను వేయవద్దని కోరుతూ ప్రధాన బ్యాంకుల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీ జీతం రాకపోవడంతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ఉద్యోగులను డిఫాల్ట్ లిస్టులో పెట్టడంతో వారికి భవిష్యత్తులో తిరిగి రుణాలు తీసుకునే అవకాశం కోల్పోతున్నారని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలలో జీతం ఏ రోజు వస్తుందో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఉన్నామని ... బ్యాంకు మేనేజర్లు ప్రభుత్వ ఉద్యోగులపై దయఉంచి వారు తీసుకున్న రుణాలకు ఈఎంఐలు కట్ చేయకూడదని బ్యాంకు మేనేజర్లకు వినతిపత్రాలు అందించామని చెబుతున్నారు.తమది ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమం కాదని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నదని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. సకాలంలో జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని టైంకి జీతాలు అందకపోతే ఉద్యోగుల కుటుంబాలు ఆందోళనలో కూరుకుపోతాయని ఉద్యోగులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఈఎమ్ఐలు చెల్లించని కారణంగా బ్యాంకులు వడ్డీలు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాక ఉద్యోగులు లోన్ యాప్స్‌లో రుణాలు తీసుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఉద్యోగ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు పెరిగితే సంతోషించాల్సిన స్థితి నుంచి జీతాలు అందితే చాలు అన్న స్థితికి ఉద్యోగులను తెచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని ముఖ్యమంత్రిని ఉద్యోగ నేతలు ప్రశ్నిస్తున్నారు. జీతాలు ఒకటో తేదీన ఇవ్వాలని కోరినా మంత్రుల కమిటీ స్పందించలేదని, సీపీయస్ ఉద్యోగుల రూ. 1300 కోట్ల రూపాయల డబ్బులను ఇవ్వాల్సి ఉందని ఏపీ జేఏసీ నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు చెబుతున్నారు. ఏప్రిల్ నుంచి జీపీఎస్ కు సంబంధించిన ఉద్యోగులకు సమాచారం రావడం లేదని, ప్రభుత్వం నెలాఖరులోగా ఇస్తామని చెప్పినా ఉద్యోగులకు నమ్మకం లేకుండాపోయిందని అన్నారు.సిపిఎస్ రద్దు అంటుంటే జిపిఎస్ అంటున్నారని, పాత పెన్షన్ తప్ప ఇతర ఏది తీసుకువచ్చిన మేము అంగీకరించేది లేదని తెగేసి చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేస్తామని, హామీ ఇచ్చారని, అయితే ఆ హామీని అమలు చేయాలని అడుగుతుంటే స్పందన లేకుండాపోయిందని బొప్పరాజు మండిపడ్డారు.

# ఎన్నికల మూడ్ లోకి జగన్

## టెక్కలి అభ్యర్థిగా దువ్వాడ

శ్రీకాకుళం, ఏప్రిల్ 21,ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయారా? అభ్యర్థుల ప్రకటనకు రెడీ అయ్యారా? మరో ఏడాది సమయం మాత్రమే ఉండటంతో ఎన్నికల ప్రచారానికి సైతం సై అంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. అందుకు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం మూలపేటలో శ్రీకారం చుట్టారని తెలుస్తోంది. నౌపడలో జరిగిన సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగం ఎన్నికల సమరాన్ని తలపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఓటు బ్యాంకును క్యాష్ చేసుకునేందుకు కీలకమైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్నికలమూడ్‌లోకి వెళ్ళిపోయినట్లు సంకేతాలు సైతం ఇచ్చేశారు. ఇతర పార్టీలపై విమర్శల దాడి చేశారు. అదే సందర్భంలో టెక్కలి నియోజకవర్గం అభ్యర్థిని సైతం ప్రకటించేశారు. ఇదే సందర్భంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కూడా సీఎం జగన్ కోరారు. సీఎం జగన్ ప్రసంగాన్ని పరిశీలిస్తే ఇక సీఎం జగన్ ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయారని తెలుస్తోందిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికలకు సై అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా సీఎం జగన్ వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలతో దూకుడు పెంచారు. అయితే తాజాగా సీఎం జగన్ ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని నౌపడ బహిరంగ సభలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనంగా తెలుస్తోంది. వైనాట్ 175 అనే నినాదంతో సీఎం వైఎస్ జగన్ ఎన్నికలకు వెళ్లనున్నారు. అంతేకాదు అభ్యర్థుల ప్రకటనకు కూడా సిద్ధమైపోయినట్లు తెలుస్తోంది. పీకే సర్వేతోపాటు ఇతర సర్వేలను సైతం సీఎం జగన్ పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు కోడి కత్తికేసు, వైఎస్ వివేకా హత్యకేసు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతికూల పరిస్థితులు ఏర్పడటం, ప్రతిపక్ష తెలుగుదేశం దూకుడు పెంచడంతో ఇక ఎన్నికల సమరంలో సీఎం వైఎస్ జగన్ దూకేసినట్లు తెలుస్తోంది.కలిసొచ్చిన ఏప్రిల్ ప్రకటన2019 ఎన్నికలు ఏప్రిల్ 11న జరిగాయి. మే 23న ఫలితాలు



వెల్లడయ్యాయి. బుధవారం ఏప్రిల్ 19 అంటే దాదాపు ఎన్నికలకు ఏడాది సమయం ఉంది. ఈ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరిగినా.. ప్రకటన చేపట్టినా అది కలిసివస్తుందని సీఎం జగన్ భావించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఎన్నికలకు సై అన్నట్లుగా ఇండికేట్స్ ఇచ్చారని తెలుస్తోంది. 2024 ఎన్నికలకు రాజధాని అనేది లేకుండా వెళ్లడం కష్టం కాబట్టి విశాఖనే పరిపాలన రాజధానిగా ప్రకటించారు. సెప్టెంబర్ నుంచి కాపురం కూడా పెడతానని బహిరంగ ప్రకటన చేయడం వెనుక ఉద్దేశం మూడు రాజధానుల అంశమే ఎన్నికలప్రధాన అస్త్రం అని పరోక్షంగా సీఎం జగన్ తెలియజేశారు. జూలైలో రాజధాని అంశంపై కోర్టులో విచారణ జరగనుంది. సెప్టెంబర్‌లోగా విశాఖ పరిపాలన రాజధానిగా లీగల్ ఇస్యూస్‌ని అన్నింటిని అధిగమించి సెప్టంబర్ నుంచి పరిపాలన మొదలు పెట్టడానికి సీఎం జగన్ సన్నద్ధమైపోయినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు ఎమ్మెల్యే అభ్యర్థులను సీఎం జగన్ ఎక్కడా ప్రకటించలేదు. కానీ తొలిసారిగా శ్రీకాకుళం జిల్లాలో అభ్యర్థిని ప్రకటించారు. అందుకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నౌపడ బహిరంగ సభను సీఎం వైఎస్ జగన్ వేదికగా మార్చుకున్నారు. టెక్కలి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రకటించారు. టెక్కలి నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో దువ్వాడ శ్రీనివాస్ బరిలో ఉంటారని ప్రకటించారు. దువ్వాడ శ్రీనివాస్‌కు అండగా ఉండాలని.. గెలిపించాలని సీఎం జగన్ కోరారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీనివాస్ సాగునీటి కోసం రూ.70కోట్లతో చేపట్టాల్సిన పనులకు సీఎం జగన్ గ్రాంట్స్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. టెక్కలి వైసీపీ అభ్యర్థిగా ఎలాంటి కన్ఫ్యూజన్ వద్దని తేల్చి చెప్పేశారు. కన్ఫ్యూజన్ ఉంటే నష్టపోతామని ఇక అలాటి పరిస్థితి ఉండకూడదని తేల్చి చెప్పేశారు.దువ్వాడ శ్రీనివాస్‌కు వచ్చే ఎన్నికల్లో టికెట్ అని సీఎం జగన్ క్లారిటీ ఇచ్చేశారు. ఇకపోతే టెక్కలి నియోజకవర్గం నుంచి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో దువ్వాడ శ్రీనివాస్ వర్సెస్ అచ్చెన్నాయుడుగా టెక్కలి ఎన్నికలు జరగనున్నాయి.ఇకపోతే ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీలపై సీఎం వైఎస్ జగన్ విమర్శల దాడిలో స్పీడు పెంచారు. నౌపడ బహిరంగ సభలో రెచ్చిపోయి మరీ విమర్శలు చేశారు. ఒకే అబద్ధాన్ని పదే పదే చెప్పి అదే నిజమని నమ్మించే చీకటి యుద్ధం రాష్ట్రంలో జరుగుతుందని జగన్ ఆరోపించారు. పేదల పక్షాన నిలబడ్డ మీ బిడ్డకు, వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న వారికి మధ్య యుద్ధం జరుగుతుందని సీఎం జగన్ సభలో వెల్లడించారు. వారి మాదిరిగా మీ బిడ్డకు ఎల్లో మీడియా లేవని, దత్తపుత్రుడు లేడంటూ సెటైర్లు వేశారు.ఈ యుద్ధంలో నా ధైర్యం మీరు.. ఈ యుద్ధంలో నా నమ్మకం మీరు. ఈ యుద్ధంలో నా ఆత్మవిశ్వాసం మీరు. మీ బిడ్డ నమ్ముకున్నది.. దేవుడి దయ, మీ చల్లని దీవెనలు అని సీఎం జగన్ స్పష్టం చేశారు. తోడేళ్లంతా ఒక్కటవుతున్నాయి. ఈ అబద్ధాలను నమ్మకండి. వారి మాదిరిగా అబద్ధాలు చెప్పే అలవాటు మీ బిడ్డకు లేదు. మీ ఇంట్లో మంచి జరిగిందా లేదా అనేది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మంచి జరిగిందనుకుంటే మీ బిడ్డకు సైనికులుగా మీరే నిలబడండి అని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

# వివేకాలో కేసు తెరపైకి రెండో భార్య..

కడపమాజీ మంత్రి వివేకా హత్య కేసులో సీబీఐ దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆయన రెండో భార్య షేక్ షమీమ్‌పై చాలామంది ఫోకస్ పడింది. అసలు ఆమె వెర్షన్ ఏంటి..? ఆమెతో వివేకా ఎలాంటి విషయాలు పంచుకునేవారు..? మర్డర్ గురించి ఎవరిపై ఆమెకు అనుమానాలు ఉన్నాయి వంటి విషయాలు ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ క్రమంలోనే ఆమె తొలిసారిగా ఇచ్చిన స్టేట్మెంట్ సంచలనంగా మారింది. వివేకాతో 2010 లో వివాహం అయ్యిందని.. 2011లో మరోసారి వివాహం చేసుకున్నట్లు షమీమ్ తెలిపారు. 2015లో తమకు షహన్షాన్ పుట్టినట్లు వివరించారు. వివేక హత్యకు కొన్ని గంటల ముందు కూడా తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు షమీమ్ తెలిపారు. తమ వివాహం వివేకా కుటుంబ సభ్యులకు ఇష్టం లేదని ఆమె తెలిపారు. వివేకా బామ్మర్ది, అల్లుడి అన్న నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి తనను, తన కుటుంబ సభ్యుల్ని ఎన్నోసార్లు బెదిరించారని ఆమె తెలిపారు. వివేకాకు దూరంగా ఉండమని సునీతా రెడ్డి సైతం హెచ్చరించేదని షమీమ్ వెల్లడించారు. వివేకా ఆస్తిపై సునీత భర్త రాజశేఖర్‌కు, వివేకా పదవిపై శివప్రకాశ్ రెడ్డికి కాంక్ష ఉండేదన్నారు. తమ కొడుకు షహన్షాన్ పేరు మీద 4 ఏకరాలు కొందామని వివేకా అనుకున్నా.. శివ ప్రకాష్ రెడ్డి ఆపేశాడని ఆమె వివరించారు. వివేకాను సొంత కుటుంబ సభ్యులే దూరం పెట్టారని.. అన్యాయంగా వివేకా చెక్ పవర్ తొలగించారని ఆమె ఆరోపించారు. చెక్ పవర్ తొలగించడంతో వివేకా ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడని షమీమ్ తెలిపారు. బెంగుళూరు ల్యాండ్ సెటిల్మెంట్ ద్వారా 8 కోట్లు వస్తాయని వివేకా తనతో చెప్పాడని.. హత్యకు కొన్ని గంటల ముందు కూడా 8 కోట్లు గురించి ఆయన తనతో మాట్లాడినట్లు ఆమె తెలిపారు. చనిపోయిన తరువాత వివేకా ఇంటికి వెళ్దామనుకున్న.. శివ ప్రకాష్ రెడ్డి మీద భయంతో అటు వైపు వెళ్లలేకపోయానని షమీమ్ వెల్లడించారు.

# అమెరికాలో గన్ ఫైర్

## దుండగుల కాల్పుల్లో ఏలూరు వాసి మృతి

అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. దుండగుల కాల్పుల్లో తెలుగు యువకుడు ఒకరు దుర్మరణం చెందాడు. వెస్ట్ కొలంబస్‌లో అర్ధరాత్రి 12.50 లకు జరిగిన ఈ ఘటనలో ఏలూరు వాసి వీర సాయిష్ ప్రాణాలు కోల్పోయాడు. ఫ్రాంక్లింటన్, 1000 వెస్ట్‌బ్రాడ్ స్ట్రీట్‌లోని షెల్ గ్యాస్ స్టేషన్ పని చేస్తున్న వీర.. దోపిడీకి ప్రయత్నించిన దొంగను అడ్డుకున్నాడు. దాంతో రెచ్చిపోయిన దుండగులు, సాయిష్ వీరపై కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో సాయిష్ ప్రాణాలు కోల్పోయాడు. కాగా, కాల్పులకు తెగబడిన అనుమానితుడి ఫోటోలను కొలంబస్ పోలీసులు విడుదల చేశారు. ఈ సంవత్సరం కొలంబస్‌లో ఇది 50వ హత్య కావడం గమనార్హం.24 ఏళ్ళ సాయిష్ వీర మరో రెండు వారాల్లో ఉద్యోగం మానేయాలని అకున్నాడు. కానీ, ఇంతలోనే ఈ అనుకోని ఘటన జరగడం.. అతని కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సాయిష్ వీర కొలంబస్‌లో మాస్టర్స్ చేస్తున్నాడు. ఊ1 – ః వీసా కూడా తీసుకున్నాడు. అందరికి అడగ్గానే హెల్ప్ చేసే వాడనీ.. అలాంటి వ్యక్తికి ఇలా జరగడం బాధాకరమని అతని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాయిష్ వీర బాడీని అమెరికా నుంచి భారత్‌కు తరలించేందుకు స్నేహితులు సన్నాహాలు చేస్తున్నారు. తరలింపు భారీ ఖర్చుతో కూడుకున్నది కావడం వల్ల ఫండ్ రైజింగ్ చేపడుతున్నారు. సాయిష్ బాడీని ఇండియాలోని సొంతూరికి తరలించేందుకు సాయం చేయాలని అతని స్నేహితుడు నవీన్ క్రిష్ణ కాపిశెట్టి ట్విటర్‌లో కోరారు. అందరూ ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేయాలని పిలుపునిచ్చారు. అతనికి కుటుంబానికి మేలు చేసినవారు అవుతారని పిలుపునిచ్చారు. ఇందుకోసం భారత ప్రభుత్వం కూడా సహకరించాలని కోరుతూ.. ప్రధాన మంత్రి కార్యాలయాన్ని, అమెరికాలోని ఇండియన్ ఎంబసీని, హైదరాబాద్ లోని అమెరికన్ ఎంబసీని ట్యాగ్ చేశాడు. సాయిష్ కుటుంబానికి అతని చివరి చూపులు కల్పించే బాగ్యం కల్పించాలని కోరాడు.

# వైద్యురాలిగా వేషం..

## ఉద్యోగాల పేరిట మోసం

కాకినాడ తెల్లకోటు ధరించి, మెడలో స్టెతస్కోప్ వేసుకుని వైద్యురాలిలా కాకినాడ జీజీహెచ్ ప్రాంగణంలో తిరుగుతూ ఉద్యోగాలిప్పిస్తానంటూ మోసం చేసిన యువతిని ఒకటో పట్టణ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన సానా అరుణసాయి(24) జీఎన్ఎం కోర్సు పూర్తిచేసింది. ఎక్కడా ఉద్యోగం లభించకపోవడంతో గత డిసెంబరు నుంచి జీజీహెచ్లో ప్రయత్నించింది. అక్కడా ఉద్యోగం లభించలేదు.అనంతరం ఆమె వైద్యురాలి అవతారం ఎత్తింది. రోజూ ఆసుపత్రికి వెళ్తుండేది. ఈ క్రమంలో కాకినాడకు చెందిన ఎస్.మమత, మాధురి పరిచయమయ్యారు. ఖాళీగా ఉన్నామని ఉద్యోగం ఇప్పించాలని వారిద్దరూ ఆమెను కోరారు.ఇదే అదనుగా తీసుకున్న అరుణసాయి ఆరోగ్య మిత్రలో ఉద్యోగాలు ఇప్పిస్తానని దానికి కొంత ఖర్చవుతుందని చెప్పింది. వారిద్దరూ ఆమెకు పలు దఫాలుగా రూ.47వేలు అందజేశారు. అనంతరం ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించి ఇద్దరూ గురువారం జీజీహెచ్కు వెళ్లారు. సెక్యూరిటీగార్డు సహాయంతో నిందితురాలిని పట్టుకుని అవుట్పోస్టు పోలీసులకు అప్పగించారు. అనంతరం ఆమెను వన్టౌన్ పోలీసుస్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు. ఇదే తరహాలో ఇంకా ఎవరినైనా మోసం చేసిందా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నెల్లూరు వైసీపీలో ఆరని మంటలు



నెల్లూరు, ఏప్రిల్ 21, నెల్లూరు జిల్లా వైసీపీ నేతల మధ్య విభేదాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. ఈ టైంలో మిగతా నేతల మధ్య ఐక్యత పెరగాల్సింది పోయి? కలహాలు మరింత ఎక్కువ అయ్యాయట. ప్రధానంగా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ వ్యవహార శైలిపై పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిర్వహించే సమావేశాలకు అనిల్ కుమార్ యాదవ్ హాజరు కావడంలేదట. అటు అనిల్‌కు బాబాయ్ వరుసయ్యే రూప్ కుమార్ యాదవ్ ఆయనతో విభేదించి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా ఆయన సొంతంగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారట. అనిల్ కుమార్ యాదవ్ వ్యవహార శైలిపై మంత్రి కాకాణి..ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి?జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సీఎం జగన్‌కు ఫిర్యాదు చేశారట.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రాంనారాయణ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల పార్టీకి దూరమయ్యారు. అదే టైంలో పార్టీ కీలక నాయకుల మధ్య విభేదాలు పెరిగిపోతున్నాయి. రూరల్ పరిధిలోని అల్లిపురం దగ్గర అనిల్ అనుచరుడు లే ఔట్ వేశారు. నీటిపారుదల శాఖకు చెందిన స్థలాన్ని ఆక్రమించి అందులో కలిపేశారనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనిల్ మద్దతిస్తున్నారన్నది లోకల్ టాక్. నెల్లూరు రూరల్ పరిధిలోనే ఉన్న కొత్తూరు అంబాపురం వద్ద ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారు. ఆ విషయంలో అనిల్ అనవసరంగా జోక్యం చేసుకున్నారని దళిత సంఘాలు విమర్శిస్తున్నాయి. రూరల్ నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్తగా ఆదాల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

ఆయనతో సంప్రదించకుండానే అన్ని వ్యవహారాల్లో అనిల్ జోక్యం చేసుకుంటున్నారట. ఈ విషయాన్ని ఆదాల మంత్రి కాకాణి దృష్టికి తీసుకెళ్ళారట.మరోవైపు?ఇటీవల జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో మంత్రి కాకాణి సమావేశమయ్యారు. అదే సమయంలో హైదరాబాదులో ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని హుటాహుటిన నెల్లూరు పిలిపించారట. ఆ సమావేశంలో అనిల్ కుమార్ వ్యవహార శైలిపైనే ప్రధాన చర్చ జరిగిందట. సమన్వయం కోసం సీఎం జగన్ త్వరలోనే జిల్లా పార్టీ నేతలతో సమావేశం నిర్వహించ బోతున్నారట. ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో కీలకమైన జిల్లాలో ఈ పరిస్థితి ఏంటని వైసీపీ అగ్రనాయకత్వం కూడా ఆగ్రహంతో ఉందట. నేతలు కలిసికట్టుగా పనిచేయకపోతే పార్టీ తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది గనుక జరగబోయే సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. జగన్‌తో మీటింగ్ తర్వాతైనా? నెల్లూరు నేతల మధ్య విభేదాలు తొలగుతాయో లేదో చూడాల్సిందే.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

## ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు బద్వేలు నియోజకవర్గం లో ముస్లింలకు వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జరగబోయే రంజాన్ ముస్లింలలో ఆనందం నింపాలని వారు కోరారు. దాదాపు నెలరోజులపాటు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉండి ముస్లింలు రంజాన్ పండగను చేసుకుంటున్నారని వారు అన్నారు. రంజాన్ పండుగ ముస్లిం కుటుంబాలలో సంతోషం కలిగించాలని వారు కోరుకున్నారు. ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ ముస్లింలకు కొత్త భవిష్యత్తుకు నాంది కావాలని వారు కోరారు.

# సీఎం జగన్ పై ఎంపీ రామ్మోహన్ సెటైర్లు

శ్రీకాకుళం చంద్రబాబు చేసిన సంస్కరణలను దేశంలోని కీలక నేతలు ఆచరించారని, మోడల్గా తీసుకున్నారని.. ప్రధానిగా వాజ్పాయ్ సయితం.. చంద్రబాబు సలహాలు తీసుకునేవారని ఎంపీ రామ్మోహన్ అన్నారు. దివాళా తీస్తున్న రాష్ట్రాన్ని చంద్రబాబే బాగు చేయగలరని ప్రజలు అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు హయాంలో భావనపాడు పోర్ట్ అనుమతులు తీసుకోస్తే నాలు గేళ్లు ఏం చేసారని సీఎం జగన్ను ఉద్దే శించి రామ్మోహన్ నాయుడు ప్రశ్నిం చారు. పోర్టు శంఖుస్థాపన ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. పోర్టు పేరు, ఊరు మార్చారని.. అసలేం చేస్తున్నా రో అర్థం కావడంలేదన్నారు.10 కిలో మీటర్ల రోడ్డే వేయలేకపోయారని.. ఇక పోర్టు నిర్మిస్తారా? అంటూ ఎద్దేవా చేశా రు. జగన్ హామీలు పేపర్లో రాసుకోవడానికి తప్ప.. ఒక్క రూపాయి రావడం లేదన్నారు. బోగాపురం ఏయిర్పోర్టు మరో కొత్త డ్రామాగా ఆయన అభివర్ణిం చారు.

# మట్టి తరలింపును అడ్డుకున్న కొల్లు రవీంద్ర

మచిలీపట్నం శారదానగర్ వద్ద అక్రమ మట్టి రవాణాని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అడ్డుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలు మట్టి తరలించారు. అక్రమ మట్టి తరలింపుపై రెవెన్యూ అధికారులకు అయన ఫోన్ లో ఫిర్యాదు చేసారు. అక్రమ మట్టి రవాణాని అడ్డుకున్న టీడీపీ నేతలపై మట్టి మాఫియా మూకుమ్మడి దాడి చేస్తున్నారు. మా ట్రాక్టర్లను అడ్డుకునే అధికారం మీకెవరిచ్చారంటూ టీడీపీ నేతలపై ఎదురుదాడి చేస్తున్నారు. విషయం తెలుసుకునేందుకు వచ్చిన వీఆర్ఓపై కూడా మట్టి మాఫియా దాడికి పాల్పడింది. టీడీపీ నగర కార్యదర్శి కాంతారావుపై దౌర్జన్యానికి దిగింది. మట్టి మాఫియా దాడిని అయన తీవ్రంగా ఖండించారు.

# ఏపీలో గులాబీకి అడగడుగునా అడ్డంకులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్) విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం పేరుతో ఏపీలో అడుగు పెట్టాలనుకున్న భారత రాష్ట్ర సమితి పరిస్థితులు అనుకూలించలేదు. ప్రైవేటీకరణను తాత్కలికంగా పక్కన పెట్టామన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ప్రకటనతో విశాఖలో విజయోత్సవాల పేరుతో భారీసభ నిర్వహించాలని అనుకున్నారు. కానీ రెండు రోజులకే అది తేలిపోయింది. ఇప్పుడు బిడ్ కూడా వేయలేకపోయారు. దీంతో స్టీల్ ప్లాంట్ కార్మికసంఘ నేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ ఈవోఐకి బిడ్ ఎందుకు వేయలేదని ప్రశ్నిస్తున్నారు. దీంతో ఏపీలో బహిరంగసభ పెట్టాలనుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఆదిలోనే హంసపాదు ఎదురయినట్లు అయింది. బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించిన తర్వాత తెలంగాణతో పాటు ఏపీలోనూ బలంగా మార్చాలనుకున్నారు. సీఎం కేసీఆర్ చాలా మంది సీనియర్ నేతలను సంప్రదించారు. కానీ ఒక్కరూ కూడా ఆసక్తి చూపించలేదు. చివరికి ప్రధాన పార్టీల తరపున మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి మూడు సార్లూ ఓడిపోయిన తోట చంద్రశేఖర్ ను రంగంలోకి తెచ్చారు. అయితే కేసీఆర్ దృష్టి అంతా సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ మీద ఉంది. ఆయనతో చర్చలు కూడా జరిపారు. అయితే బీఆర్ఎస్‌కు ఏపీలో ఉన్న ఇమేజ్ దృష్ట్యా ఆయన ఆలోచిస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి స్టీల్ ప్లాంట్ ఇష్యూ ఉపయోగపడుతుందనే పరిస్థితులు వచ్చాయి. బిడ్ వేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించినప్పుడు మొదట లక్ష్మినారాయణే కేసీఆర్ ను పొగిడారు. కానీ ఇప్పుడు బిడ్ వేయకపోవడంతో ఆయన కూడా బీఆర్ఎస్‌లో చేరికపై ఆలోచించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణలో ప్రస్తుతం రాజకీయ వాతావరణం గంభీరంగా ఉంది. అన్ని పార్టీలు పూర్తిగా ఎన్నికల మూడ్ లోకి వచ్చాయి. వచ్చే నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అంటే ఇంకా గట్టిగా ఆరు నెలల సమయం కూడా లేదు. ఇలాంటి సమయంలో కేసీఆర్ ఆంధ్రాలో పార్టీ కోసం.. తెలంగాణను నిర్లక్ష్యం చేసే పరిస్థితి లేదు. ఏపీ స్టీల్ ప్లాంట్ కోసం బిడ్ వేస్తే తెలంగాణలో యాంటీ సెంటిమెంట్ పెరుగుతుదన్న ఆందోళనతోనే కేసీఆర్ వెనక్కి తగ్గారన్న ప్రచారం ఉంది. వేల కోట్లు విశాఖ స్టీల్ ప్లాంట్ కు పెట్టే బదులు తెరిపిస్తామని తెలంగాణ ఉద్యమ సమయంలో చెప్పిన తెలంగాణ పరిశ్రమల్ని తెరిపించాలి కదా అన్న ప్రశ్న ప్రధానంగా వస్తుంది. ఇది బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారుతుంది.అందుకే వెనక్కి తగ్గారు. ఇప్పుడు ఈ కారణంతో బహిరంగసభ పెట్టడం కష్టమే. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చినప్పటికీ.. ఇతర రాష్ట్రాల్లో పార్టీ విస్తరణపై ఇంకా దృష్టి పెట్టలేదు. మహారాష్ట్రలో మాత్రం వరుసగా మూడు సభలు పెడుతున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోవడం లేదు. ఎన్నికలు ఉన్న కర్ణాటకపై అసలు దృష్టి పెట్టలేదు. ఏపీ, ఒడిషాలకు ఇంచార్జుల్ని నియమించినప్పటికీ ఎలాంటి కార్యకలాపాలు లేవు. తెలంగాణలో మూడో విజయం సాధిస్తే వచ్చే పాజిటివ్ ఇమేజ్‌తో.. ఇతర రాష్ట్రాల్లో పార్టీని విస్తరించాలన్న లక్ష్యంతో కేసీఆర్ ఉన్నట్లుగా తెలుస్తోంది.

# టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో తండ్రీకొడుకులు అరెస్టు

హైదరాబాద్ తెలంగాణలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో మర ఇద్దరు అరెస్టు అయ్యారు. ఈసారి తండ్రీ కుమారుడిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. వీళ్లిద్దరు నిందితుల నుంచి పేపర్ కొనుగోలు చేసినట్టు గుర్తించారు. అందుకే ఈ ఉదయం అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో నిందితుల జాబితా పెరిగిపోతోంది. విచారణ చేసే కొద్ది కొత్త కొత్త పేర్లు బయటకు వస్తున్నాయి. నిందితుల ఇచ్చిన సమాచారం, వారి ఫోన్ డేటా ఆధారంగా కేసును చాలా వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగానే ఇద్దర్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో అరెస్టైన డాక్య ఇచ్చిన సమాచారం మేరకు జనార్దన్, అతని తండ్రి మహిభయ్యాను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# జూన్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్న ఆర్‌బీఐ

ముంబాయి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రజలకు మరోసారి ఉపశమనాన్ని ప్రకటించవచ్చు. ఈ ఏడాది జూన్ నెలలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో కూడా, రెపో రేటు పెంపును రిజర్వ్ బ్యాంక్ నిలిపివేయవచ్చు. ఈ నెల ప్రారంభంలో, 3-6 తేదీల్లో జరిగిన సమావేశం కూడా రెపో రేటును కేంద్ర బ్యాంక్ పెంచలేదు, 6.5 శాతం వద్ద యథాతథంగా కొనసాగించింది.దేశంలో ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి గత ఏడాది మే నెల నుంచి ఆర్‌బీఐ వడ్డీ రేట్లను ఎప్పటికప్పుడు పెంచింది. ఈ పెంపు సరిపోతుందని, ఇక కొత్తగా పెంచాల్సిన అవసరం లేదని భారత రెపో రేటును నిర్ణయించే ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, జూన్ సమావేశంలో కూడా రెపో రేటులో ఎటువంటి మార్పులు చేయకుండా సెంట్రల్ బ్యాంక్ స్థిరంగా ఉంచుతుందని మార్కెట్ భావిస్తోంది.జూన్‌లో జరిగే ద్వైమాసిక (రెండు నెలలకు ఒకసారి) సమీక్షలో రెపో రేటు పెంచకుండా ఉండాలంటే, రెండు ప్రధాన అంశాలపై సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెడుతుంది.

1. అసంపూర్తి రుతుపవనాల కారణంగా పంట దిగుబడులు తగ్గి ఆహార ఉత్పత్తుల ధరలు పెరగకూడదు 2. ముడి చమురు ధరలు పెరకూడదు అంటే, రెపో రేటును నిలకడగా ఉంచడంలో రుతుపవనాలు, ముడి చమురు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పొచ్చు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కనిపించవచ్చని భారత వాతావరణ విభాగం గతంలోనే హెచ్చరించింది. అంటే, వర్షపాతం తగ్గి ఎండలు మండిపోతాయి. దాని ప్రభావం పంట దిగుబడులపై పడుతుంది. రుతుపవనాల లోపం వల్ల ఏర్పడే ప్రతికూల ప్రభావంతో ద్రవ్యోల్బణం ఎక్కువ స్థాయిలోనే ఉండవచ్చన్నది రిజర్వ్ బ్యాంక్




ఆఫ్ ఇండియా (ఖీఃఎ) ఆరుగురు సభ్యుల ఓఖఅ అభిప్రాయం. అయితే, ప్రతికూల పరిస్థితులను తట్టుకుని పంట ఉత్పత్తి తగ్గకపోయినా లేదా ఆహార పదార్థాల ధరలు పెరగకపోయినా ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని అంచనా.ఒక సంవత్సరం క్రితం గరిష్ట స్థాయిలకు చేరిన కమొడిటీల ధరలు ఇప్పుడు బాగా దిగవచ్చాయి. దీనివల్ల.. వస్తు తయారీ కంపెనీలపై పెట్టుబడి వ్యయాల భారం బాగా తగ్గింది. ఫలితంగా వస్తు ధరలు తగ్గుతాయి. రియల్ ఎస్టేట్ కూడా పుంజుకుంది. కాబట్టి, జూన్ సమావేశంలో కూడా రెపో రేటు పెంచకుండా అడ్డుపడే పరిస్థితులు ప్రస్తుతానికి సానుకూలంగానే ఉన్నాయి. 2.5 శాతం పెరిగిన రెపో రేటు గత ఏడాది మే నెల నుంచి ఇప్పటి వరకు, గత 11 నెలల్లో జరిగిన ఆరు విధాన సమీక్షల్లో రెపో రేటు మొత్తంగా 2.5 శాతం లేదా 250 బేసిస్ పాయింట్లు ఖీఃఎ పెంచింది.

## పోలీసు గ్రీవియన్స్ డే కు 12 అర్జీలు ....

--- నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి




నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 21 విభారె న్యూస్ :-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న12 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ,స్పెషల్ బ్రాంచ్ సీఐ దస్తగిరిబాబు ఎస్పీ సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి కాన్వాయ్ ని అడ్డుకున్న రైతులు.



--సర్వే పనులు ఆపివేసే వరకు రాస్తారోకో విరమించేది లేదని కూర్చున్న రైతులు.

---జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎంపి.

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 21 విభారె న్యూస్ :-నంద్యాల నుండి జమ్ములవడుగు వరకు జాతీయ రహదారి 167 కె నిర్మాణం కోసం భూసేకరణ జరుగుతున్న అధికారులు, కానాల, రైతు నగరం గ్రామాల్లోని పేద రైతుల కడుపులు కోట్టే విధంగా ప్లాన్ రూపొందించారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆ గెజిట్ ను మార్చాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు గ్రామాల రైతులు గత నాలుగు రోజుల క్రితం నుండి సర్వే జరుగుతున్న భూముల్లో ఆందోళన నిర్వహించి, నేడు కానాల సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు సభ్యుడు శ్రీ పోచా బ్రహ్మానంద రెడ్డి గారి కాన్వాయ్ కి అడ్డుగా కూర్చుని, పోలీసులు ఎంత బలవంతం చేసిన ఆక్కడినుండి లేసేది లేదని, ఎంపీ గారు మా సమస్యను విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చేవరకు ఇక్కడ నుండి కథలమని రోడ్డుకు అడ్డంగా పండుకొని నిరసన తెలిపారు. ఎంపీ గారు వాహనం నుండి దిగివచ్చి ఆందోళనకారులతో చర్చించి తమ సమస్యలను తెలుసుకొని వెంటనే జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ , సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు , సిపిఎం నాయకులు నరసింహ, బాల వెంకట్, నిరంజన్ మరియు గ్రామ రైతులు ఎంపీ గారు తో మాట్లాడుతూ ప్రభుత్వం వేస్తున్న రహదారికి మేము వ్యతిరేకం కాదు. కానీ అధికారులు ముందుగా ప్లాన్ చేసినటువంటి ప్రకారం కాకుండా, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, భూస్వాములు, అధికార పార్టీ నాయకుల భూములను కాపాడేందుకే ప్లాన్ మార్చి కేవలం ఎకరా మరియు రెండు ఎకరాల లోపు భూములున్న పేద రైతుల భూముల మధ్యలో రహదారి వచ్చే విధంగా సర్వే చేస్తున్నారని, ఈ విధంగా చేయడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని, పేదలకు నష్టం తగ్గే విధంగా, ప్రభుత్వంపై భారం తగ్గే విధంగా ప్రత్యామ్నాయంగా ఉన్న ప్రభుత్వ భూమి లోని రహదారి కిరువైపులా భూసేకరణ చేసి పేద రైతులకు మేలు చేసే విధంగా ప్లాన్ రూపొందించమని అనేకమార్లు సంబంధిత అధికారుల ముందు మొరపెట్టుకున్న తమ సమస్యను పరిష్కారం చేయడం లేదని గత్యంతరం లేకనే రైతు సంఘాల ఆధ్వర్యంలో రోడ్లపై కొచ్చి కూర్చున్నామని, ఎంపీ గారైన తమరు వెంటనే జోక్యం చేసుకొని తమ సర్వే పనులు వెంటనే ఆపుదల చేయించి మా గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మా అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రహదారి నిర్మించాలని, 2013 కేంద్ర ప్రభుత్వ భూ సేకరణ చట్టాన్ని అమలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతవరకు ఆందోళన విరమించమని రైతులందరూ భీష్మించి కూర్చున్నారు. వెంటనే ఎంపీ గారు ఫోన్లో స్థానిక జాయింట్ కలెక్టర్ గారితో మాట్లాడి సర్వే పనులను వెంటనే ఆపివేస్తామని, త్వరలోనే గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటా మని హామీఇచ్చాడు. ఎంపీ గారి హామీతో తాత్కాలికంగా ఆందోళన నిర్మిస్తున్నామని, హామీ అమలు జరిగే వరకు కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా రైతులందరం కలిసి పోరాడుతామని రైతులు ,,రైతు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు యూసఫ్, ఖాదర్ వలీ తోపాటు రైతులు చైతన్య, వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, రామ చిన్నమ్మ, మోహన్ రావు,, సుబ్బారావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పి ఓ ఎల్ ఆర్ సర్వే వేగవంతంగా పూర్తి చేయండి

--మండల సర్వేయర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

--రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి.



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 21 విభారె న్యూస్ :-ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ కింద పెండింగ్లో ఉన్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిఓఎల్ఆర్ రీ సర్వే, భూసేకరణ, ఇళ్ల పట్టాలు, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, చాగలమర్రి, ప్యాపిలి మండలాల్లో పెండింగ్ లో ఉన్న పిఓఎల్ఆర్ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రీ సర్వే కార్యక్రవాన్ని పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని మండల సర్వేయర్లను, ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ ను ఆదేశించారు. జూపాడుబంగ్లా పాములపాడు కొత్తపల్లి బనగానపల్లి తదితర మండలాల్లో గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీల కోసం స్మశాన వాటికలను గుర్తించి వారం రోజుల్లో నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అసైన్మెంట్ ల్యాండ్ డి మార్కింగ్ సంబంధించి సిరివెళ్ల 6.7 ఎకరాలు, బేతంచర్లలో 30 ఎకరాలు, ప్యాపిలిలో 70 ఎకరాలు, పాములపాడులో 30 ఎకరాలు పెండింగ్లో ఉందని ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత మండల తాసిల్దార్లను ఆదేశించారు. మిడుతూరు, శ్రీశైలం, బండి ఆత్మకూరు, బేతంచెర్ల, బనగానపల్లి తదితర 11 మండలాలకు హౌసింగ్ డేటా వివరాలను సమర్పించాలన్నారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి స్పందన గ్రీవెన్స్ అనాలసిస్ చేసి ఏపి సబ్జెక్టుపై ఏపి సచివాలయం నుండి అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయో అన్వేషించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి మాట్లాడుతూ చెంచుగూడెంలలో పెండింగ్లో వున్న రేషన్ కార్డులను పంపిణీ చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. ఆధార్ డేటా నమోదు ప్రక్రియకు సంబంధించి అనుమానాలు ఉంటే డిఎల్డిఓతో నివృత్తి చేసుకోవాలన్నారు. ఆళ్లగడ్డలో సర్వేయర్లు సెలవులో వెళ్లిపోయిన అంశంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తాసిల్దార్ ను ఆమె ఆదేశించారు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన వివరాలు పంపాలని జెసి సంబంధిత మండల తాసిల్దారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, జాతీయ రహదాలకు సంబంధించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి



--- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 21 విభారె న్యూస్ :- నంద్యాల కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతల య్య మాట్లాడుతూ 24 వతేదిన విజయవాడ లో జరుగు జై భారత్ సత్యాగ్రహ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సభలో జాతీయ స్థాయి మరియు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరవుచున్నారనీ కనుక ఈ కార్యక్రమమునకు నంద్యాల నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పార్టీ అనుబంధ సంస్థలైన మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్, సేవాదళ్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, సేవాదళ్, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సమన్వయకర్తలు నంద్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయవలసిందిగా పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

డాక్టర్ చింతల మోహన్ రావు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకోటూ వాసు, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కరాటే బాలకృష్ణ, మైనారిటీ నాయకులు చాబోలి సలాం, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిపై తీగల వంతెనకు బదులు బ్యారేజీ కం బ్రిడ్జి



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 21 విభారె న్యూస్ :-..కృష్ణా నదిపై సంగమేశ్వరం వద్ద బ్యారేజీ కం బ్రిడ్జి తీగల వంతెనకు బదులు నిర్మాణం చేపట్టాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు రమణారెడ్డి , చింతకుంట ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వం 167 కె రహదారి నిర్మాణంలో భాగంగా తీగల వంతెన ప్రతిపాదన బదులుగా. సంగమేశ్వరం వద్ద బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మిస్తే అక్కడ దాదాపు 70 టీఎంసీల నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది అన్నారు. దీనివల్ల రాయలసీమకు త్రాగు మరియు సాగునీటికి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. ఇప్పటికే రాయలసీమ అన్ని విధాల వెనుకబడిందని . ఎగువ భద్ర పై నిర్మిస్తున్న నిర్మాణాలు ఆపాలని రాయలసీమ కు సమానంగా నీళ్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈనెల 24న రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలులోని ఎస్టీ బీసీ మైదానంలో జరిగే బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులను కోరారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమం మరింత ముందుకు సాగే విధంగాను పాలకులకు కనువిప్పు కలిగేలా రైతులు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తిమ్మాపురం గ్రామానికి చెందిన వారు పాల్గొన్నారు.

# మగధీరుడి పోరాటం ఈసారి వెయ్యి మందితో..!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ద్వి భాష చిత్రంగా రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' పై మెగా ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరిలో ఆసక్తి నెలకొంది. ఆకాశమే హద్దు అన్నట్లుగా అంచనాలున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా సినిమాను రూపొందిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.దిల్ రాజు ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఈనెల 24వ తారీకు నుండి కొత్త షెడ్యూల్ ని ప్రారంభించబోతున్నారు. అందుకోసం ఏకంగా వెయ్యి మంది ఫైటర్స్ ను సిద్ధం చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. కేజీఎఫ్ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ అందించిన అన్బరీవ్ ఈ భారీ యాక్షన్ సన్నివేశానికి దర్శకత్వం వహించబోతున్నారు.మగధీర సినిమాలో వంద మంది ఫైటర్స్ తో రామ్ చరణ్ చేసిన సన్నివేశం ఇప్పటికి కూడా తెలుగు ప్రేక్షకులు మర్చిపోలేక పోతున్నారు. అలాంటిది ఏకంగా వెయ్యి మందితో రామ్ చరణ్ పోరాటం అంటే కచ్చితంగా ఇది అంతకు మించి ఉంటుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ యాక్షన్ సన్నివేశం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ సన్నివేశాన్ని ఈనెల 24 నుండి వచ్చే నెల 5 వరకు చిత్రీకరించబోతున్నట్లుగా తెలుస్తోంది. అత్యంత ఖరీదైన యాక్షన్ సన్నివేశంగా ఈ సీన్ నిలుస్తుందని కూడా దిల్ రాజు కాంపౌండ్ నుండి సమాచారం అందుతోంది.ఈ సినిమాలో రామ్ చరణ్ కి జోడీ గా కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. కీలక పాత్రలో అంజలి కనిపించబోతుంది. రామ్ చరణ్ ను రెండు విభిన్నమైన పాత్రల్లో శంకర్ చూపించబోతున్నారు. గేమ్ ఛేంజర్ పాన్ ఇండియా రేంజ్ లో అతి పెద్ద విజయాన్ని దక్కించుకోబోతుందని మెగా ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# అఖిల్ కోసం కొత్త దర్శకుడా?

అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేసన ఏజెంట్ మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఏప్రిల్ 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకి రానుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాలో అఖిల్ రా ఏజెంట్ గా కనిపిస్తున్నాడు. హై వోల్టేజ్ యాక్షన్ జోనర్ లో ఈ సినిమా తెరకెక్కింది. మలయాళీ స్టార్ మమ్ముట్టి ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నాడు.తెలుగు మలయాళీ భాషలలో ప్రస్తుతం రిలీజ్ కాబోతోంది. ఇక ఈ సినిమా ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చి ఆకట్టుకుంది. సినిమాపై అంచనాలు పెంచేసింది. మరో వైపు సినిమా ప్రమోషన్స్ లో అఖిల్ బిజీగా ఉన్నాడు. ఇక ఈ మూవీ తర్వాత దసరా ఫేం శ్రీకాంత్ ఒదేల దర్శకత్వంలో మూవీ చేయడానికి అఖిల్ రెడీ అవుతున్నాడు అనే ప్రచారం తెరపైకి వచ్చింది.ఇప్పుడు మరో టాక్ కూడా సోషల్ మీడియాలో వినిపిస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో అఖిల్ నెక్స్ట్ సినిమా చేయడానికి కమిట్ అయ్యాడంట. ఓ



కొత్త దర్శకుడితో ఈ మూవీ ఉంటుందనే టాక్ నడుస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాకి సంబందించిన కథా చర్చలు నడుస్తున్నాయంట. డిఫరెంట్ కథాంశంతో భారీ బడ్జెట్ తో యూవీ క్రియేషన్స్ ఈ సినిమాని ప్లాన్ చేస్తుందంట.ఏజెంట్ రిలీజ్ తర్వాత యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో ప్రాజెక్ట్ పై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉననయనే మాట వినిపిస్తోంది. అయితే ఆ కొత్త దర్శకుడు ఎవరనేది మాత్రం బయటకి రాలేదు. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్ లో కేవలం ప్రభాస్ సినిమాలు మాత్రమే కాకుండా ఇతర స్టార్స్ తో కూడా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నారు.అందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి రెడీ అవుతుననరనే టాక్ నడుస్తోంది. దీంతో పాటు మరికొన్ని ప్రాజెక్ట్స్ కూడా చర్చల దశలో ఉన్నాయి. అలాగే అనుష్క నవీన్ పోలిశెట్టి కాంబినేషన్ లో మిస్టర్ అండ్ మిస్సెస్ శెట్టి అనే టైటిల్ తో తెరకెక్కిన సినిమా రిలీజ్ కి రెడీ అవుతోంది.

# సమంత 'సిటాడెల్' టీమ్ తో చిల్ మూమెంట్



స్టార్ హీరోయిన్ సమంత ఇటీవలే శాకుంతలం సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చాలా నమ్మకం పెట్టుకుని సమంత ఆ సినిమా కోసం దాదాపుగా నెల రోజుల పాటు పబ్లిసిటీ కార్యక్రమాల్లో పాల్గొన్న విషయం తెల్సిందే. సమంత పడ్డ కష్టం అంతా కూడా బూడిదలో పోసిన పన్నీరు అన్నట్లుగా శాకుంతలం ఫలితం నిలిచింది.శాకుంతలం సినిమా ఫ్లాప్ నుండి వెంటనే బయట పడ్డ సమంత ప్రస్తుతం లండన్ లో సిటాడెల్ టీమ్ తో చిల్ అవుతోంది. హిందీలో ఈ ముద్దుగుమ్మ సిటాడెల్ అనే వెబ్ సిరీస్ లో నటించిన విషయం తెల్సిందే. ఆ వెబ్ సిరీస్ ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా సమంత యూనిట్ సభ్యులతో కలిసి లండన్ వెళ్లింది.ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ కు దర్శకత్వం వహించిన దర్శక ద్వయం రాజ్ అండ్ డీకే ల దర్శకత్వంలో 'సిటాడెల్' హిందీలో రూపొందిన విషయం తెల్సిందే. ఇంగ్లీష్ లో ప్రియాంక చోప్రా మరియు రిచర్డ్ మాడెన్ కలిసి నటించిన సిటాడెల్ కు ఇది రీమేక్ అనే విషయం తెల్సిందే. ప్రియాంక చోప్రా పోషించిన పాత్రలో సమంత కనిపించబోతుంది.సమంత వరుణ్ దావన్ ముఖ్య పాత్రల్లో నటించిన సిటాడెల్ ను ప్రస్తుతం లండన్ లో ప్రీమియర్ చేస్తున్నారు. లండన్ ప్రీమియర్ కు సమంత వరుణ్ ధావన్ మరియు దర్శకులు రాజ్ అండ్ డీకే లు హాజరు అయ్యారు ఆ సందర్భంగా యూనిట్ సభ్యులతో సమంత తీసుకున్న ఈ ఫొటో వైరల్ అవుతోంది. సమంత లుక్ మరియు ఆమె ఔట్ ఫిట్ గురించి ప్రధానంగా చర్చ జరుగుతోంది. సమంత చాలా కాలం తర్వాత చిల్ అవుతూ కనిపిస్తుందని ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# సర్జరీ సక్సెస్... టీమిండియాకు గుడ్‌న్యూస్! మెగా టోర్నీకి అందుబాటులోకి!




టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు సర్జరీ విజయవంతమైంది.వెన్నునొప్పి కారణంగా జట్టుకు దూరమైన అతడు చికిత్స కోసం లండన్‌వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం శ్రేయస్‌కు సర్జరీ జరిగినట్లు సమాచారం. కాగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023 సిరీస్ తొలి మ్యాచ్‌కు దూర?మైన అయ్యర్ రెండో టెస్టుకి అందుబాటులోకి వచ్చాడు.కానీ.. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో మూడో మ్యాచ్ మధ్యలోనే జట్టు నుంచి నిష్క్రమించాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాతో సిరీస్‌కు పూర్తిగా దూరమైన అయ్యర్ ఐపీఎల్-2023 సీజన్‌కు కూడా అందుబాటులో లేకుండా పోయాడు. ఈ క్రమంలో సర్జరీ కోసం లండన్ వెళ్లిన అతడు ప్రస్తుతం కోలుకుంటున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనంలో వెల్లడించింది.కాగా అయ్యర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరో మూడు నెలల సమయం పట్టనుంది. దీంతో ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు అయ్యర్ దూరం కావడం ఖాయంగా తెలుస్తోంది. అయితే, అక్టోబరులో భారత్ వేదికగా జరుగనున్న వన్డే ప్రపంచకప్-2023 టోర్నీకి మాత్రం అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**